



తిరుపతిలో యుటిఎఫ్ దీక్షలకు సంఘీభావం ప్రకటిస్తున్న సిపిఎం జిల్లా కార్యదర్శి వందవాసి నాగరాజు



తెల్లరాయి...తరలించేయ్..!

• ఎల్లలు దాటిస్తున్న 'అధికారం' • అడవిలో రాత్రిపూట తవ్వకాలు • 'అంతేగా'అంటున్న అధికారులు

ప్రజాశక్తి -బాలాయపల్లి

రాత్రయితే చాలు తెల్లరాయి దొంగలు అడవిలో చొరబడుతున్నారు. అధికార పార్టీ నాయకులు, అధికారుల అండదండలు పుష్కలంగా ఉండడంతో ఎల్లలు దాటిస్తున్నారు. అటవీ, ప్రభుత్వ భూములను సైతం వదలకుండా కనిపించిన చోటల్లా ఎక్స్‌కవేటర్‌తో అక్రమంగా తవ్వకాలు చేసి లక్షలు ఆర్జిస్తున్నారు. అక్రమార్కులకు అధికార పార్టీ అండదండలు ఉండడంతో అటవీ, రెవెన్యూ అధికారులు అటువైపు కన్నెత్తి కూడా చూడటం లేదు. దీంతో వైట్‌క్వార్ట్జ్ (తెల్లరాయి) వ్యాపారం మూడు పువ్వులు ఆరు కాయలుగా సాగుతోంది. తెల్ల ఖనిజాన్ని లారీల్లో, ఇతర వాహనాల్లో ఎల్లలు దాటిస్తూ ప్రభుత్వ ఖజానాకు భారీగా గండికొడుతున్నారు. దీనివెనక రాజకీయ నాయకుల ఒత్తిళ్లు ఉన్నాయన్న ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. బాలాయపల్లి మండలంలో కొన్నాళ్లుగా తెల్లరాయి కనుమరుగైనా ఆశ్చర్యపోవాల్సిన అవసరం లేదు. ఎవరైనా గ్రామస్తులు అధికారులకు ఫిర్యాదు చేస్తే 'చర్యలు తీసుకుంటాం' అని ఎపుడూ చెప్పే మాటే చెప్పి 'అంతేగా అంతేగా' అంటూ తలూపుతున్నారు.

తెల్లరాయికి విదేశాల్లో డిమాండ్

మండలంలోని నాయుడు చెరువు కండ్రిగ, పెండేరెడ్డి పల్లి గ్రామాల పరిధిలోని అడవిలో తెల్లరాయి నిక్షేపాలు అధికంగా ఉన్నాయి. దీంతో ఆయా ప్రాంతాలపై కన్నేసిన



తరలుతున్న తెల్లబంగారం

అక్రమార్కులు రాత్రివేళల్లో ఎక్స్‌కవేటర్‌తో విచ్చలవిడిగా ఖనిజాన్ని తవ్వితీస్తున్నారు. ఈ ప్రాంతాల్లో లభ్యమవుతున్న తెల్లరాయి నాణ్యతలో నెంబర్‌వన్‌గా ఉండటంతో విదేశాల్లో డిమాండ్‌తోపాటు మంచి ధర పలుకుతోంది. అడవిలో లభ్యమయ్యే ఈ తెల్లరాయికి మంచి ధర ఉంటుంది. సాధారణ రాయి అయితే టన్ను రూ.5వేలు. మొదటి శ్రేణి రాయి టన్ను రూ.25వేలు. ఇది ఒక టిప్పర్‌కి రూ.7.50 లక్షల పలుకుతోంది. తెల్లరాయితో గాజు గ్లాసులు, గిన్నెలు తయారు చేస్తారు. ఇంకా రాయిని చిన్న చిన్న గుండ్రని రాళ్లుగా కత్తిరించి, నివాసాల్లోని పూలు, చెట్ల కుండీల్లో, అక్వేరియంలో ఉంచుతారు. ఈ నేపథ్యంలో నాయుడు చెరువు కండ్రిగ, పెండేరెడ్డి పల్లి గ్రామాల్లో తాజాగా దివంగతులైన అధికారపార్టీ నేత కుమారుడు పేరుచెప్పుకుని తమకు అధికారుల అండదండలు ఉన్నాయంటూ అధికారులను బెదిరిస్తూ, అడవుల్లో యథేచ్ఛగా అక్రమంగా తవ్వకాలు సాగిస్తున్నారు.

ప్రభుత్వ ఆదాయానికి గండి

క్వారీని నిర్వహించాలంటే ముందుగా మైనింగ్ అధికారులకు దరఖాస్తు చేసుకోవాలి. తర్వాత తహసీల్దార్ ద్వారా ఎన్‌ఓసీ తీసుకోవాలి. మైనింగ్ అధికారుల నుంచి అనుమతి లభించాక క్వారీ పనులు చేపట్టాలి. భూమి నుంచి వెలికి తీసిన రాయికి టన్నేజ్ ప్రకారం విలువకట్టి ప్రభుత్వానికి రుసుం చెల్లించాలి. కానీ ఎలాంటి అనుమతులు లేకుండానే అక్రమంగా ఇక్కడ తవ్వకాలు సాగిస్తున్నారు. ఇతర ప్రాంతాల్లో ఉన్న క్వారీల అనుమతి పత్రాలతో అక్రమంగా తరలిస్తున్నారు. తద్వారా ప్రభుత్వానికి రావలసిన లక్షలాది రూపాయల ఆదాయానికి గండికొడుతున్నారు. అటవీ భూముల్లో యంత్రాల ద్వారా బావి ఆకారంలో గోతులు తీసి అందులో నుంచి రాయిని వెలికి తీస్తున్నారు. అనంతరం రోజువారీ కూలీల ద్వారా అవసరమైన మేరకు రాయిని సైజులుగా కొట్టిస్తున్నారు. దాన్ని రాత్రివేళల్లో గుట్టుచప్పుడు కాకుండా లారీలకు లోడ్ చేయించి చెన్నైకి తరలిస్తున్నారు. అక్కడి వ్యాపారుల ద్వారా వాటిని విదేశాలకు ఎగుమతి చేస్తున్నట్లు సమాచారం.

చర్యలు తీసుకుంటాం : తహశీల్దార్

మండలంలో ఉన్న ప్రభుత్వ భూమిలో తెల్లరాయిని అనుమతులు లేకుండా తవ్వకాలు జరుపుతున్నట్టు మా దష్టికి వస్తే, వాహనాలు సీజ్ చేయడంతో కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకుంటాం.

'పాత పెన్షన్' ఇవ్వాల్సిందే..!

➤ 'దీక్ష'బూనిన ఉపాధ్యాయులు — చిత్తూరు, తిరుపతిలో నిరసనలు ➤

ప్రజాశక్తి - తిరుపతి టౌన్, చిత్తూరు అర్బన్

పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని, సిపిఎస్‌ను రద్దు చేయాలని యుటిఎఫ్ ఆధ్వర్యంలో తిరుపతి, చిత్తూరు జిల్లా కేంద్రాల్లో నిరవధిక దీక్షలకు పూనుకున్నారు. ఏ రాజకీయ పార్టీ అయితే పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరిస్తుందో ఈసారి ఆ పార్టీకే తాము ఓటు వేస్తామని చెప్పారు. ఒపిఎస్ పునరుద్ధరిస్తామని చెప్పిన వైసిపి నమ్మకద్రోహం చేస్తూ జిపిఎస్‌ను తీసుకొచ్చిందన్నారు. ఒపిఎస్‌ను పునరుద్ధరించేంత వరకూ తమ ఉద్యమం ఆగదని నాయకులు హెచ్చరించారు. వీరి ఆందోళనలకు సిపిఎం తిరుపతి జిల్లా కార్యదర్శి వందవాసి నాగరాజు, చిత్తూరు జిల్లా కార్యదర్శి వాడ గంగరాజు సంఘీభావం తెలిపారు. సిపిఎస్, జిపిఎస్ విధానాలను అంగీకరించబోమని, పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాల్సిందేనని యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి టి.రఘుపతి రెడ్డి, చిత్తూరు జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఎం.సోమశేఖర్‌నాయుడు, జివి రమణ డిమాండ్ చేశారు. చిత్తూరు ఆర్డీవో కార్యాలయం ఎదుట నిరవధిక నిరాహారదీక్షను ప్రారంభించారు. యుటిఎఫ్ సీనియర్ నాయకులు పాండియన్ దీక్షలో కూర్చున్న అందరికీ పూలమాలలు వేసి దీక్షను ప్రారంభించారు.

తిరుపతిలో పెద్దకాపు లేఅవుట్ లోని యూటీఎఫ్ కార్యాలయంలో దీక్ష ప్రారంభమయ్యింది. ఈ నిరాహార దీక్షలను ప్రారంభించిన రాష్ట్ర కార్యదర్శి ఎస్ ఎస్ నాయుడు మాట్లాడుతూ ముఖ్యమంత్రి ఇచ్చిన హామీ మేరకు రాష్ట్రంలోని ఉద్యోగ ఉపాధ్యాయులు అందరికీ పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని డిమాండు చేశారు. దేశంలోని అనేక రాష్ట్రాలలో సిపిఎస్ ను రద్దుచేసి పాత పెన్షన్ను పునరుద్ధరించడం జరిగిందని, ఆ విధంగా మన రాష్ట్రంలోనూ సిపిఎస్ ను, జిపిఎస్ ను పక్కనపెట్టి ఓపిఎస్ ను మాత్రమే అమలు చేయాలన్నారు. జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శిలు రాజశేఖర్, ముత్యాల రెడ్డి మాట్లాడుతూ ఓ పి ఎస్ సాధన కోసం ఈ రాష్ట్రంలో యుటిఎఫ్ సంవత్సరాల తరబడి అనేక పోరాటాలు చేసిందని, గత సంవత్సరం రోజులుగా పోరుగర్జన, సంకల్ప దీక్ష, ధర్మస్థలం లాంటి అనేక కార్యక్రమాలను చేసిందని, చివరగా రాష్ట్ర ప్రభుత్వాన్ని పాత పెన్షన్ ను అమలు చేసే దిశగా నడిపించాలనే ఉద్దేశంతో రాష్ట్రంలో బుధవారం నిరాహార దీక్షలు ప్రారంభమయ్యాయి. గురువారం జిల్లాస్థాయిలో నిరాహార దీక్షలు ప్రారంభించామని, రాష్ట్ర ప్రభుత్వం పాత పెన్షన్ విధానాన్ని అమలు చేసేంతవరకు ఈ నిరాహార దీక్షలు కొనసాగుతాయని తెలిపారు. రాష్ట్ర కార్యవర్గ సభ్యులు దేవరాల నిర్మల మాట్లాడుతూ 2003 డీఎస్సీ వారికి పాత పెన్షన్ను కొనసాగించాలని కేంద్ర ప్రభుత్వం ఆదేశాలు ఇచ్చిందని, దానిని అమలు చేయడంలో రాష్ట్ర ప్రభుత్వం తాత్సారం చేయడం తగదని, దీనివలన ఆ కాలంలో నియమితులైన ఉపాధ్యాయులు పెద్ద మొత్తంలో నష్టపోతారని, వెంటనే కేంద్ర ప్రభుత్వం సూచనల ఆధారంగా వారికి పాత పెన్షన్ వర్తించేటట్లు ఉత్తర్వులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ నిరాహార దీక్షలో కోశాధికారి పత్తిపాటి రమేష్ నాయుడు, జిల్లా కార్యదర్శులు దండు రామచంద్రయ్య, మస్తానయ్య, సుధీర్, మోహన్ బాబు, ప్రభాకర్, రాష్ట్ర కౌన్సిలర్లు రామమూర్తి రాజు, రమేష్, వాసుదేవరావు ఆడిట్ కమిటీ సభ్యుడు శివకుమార్, కార్యకర్తలు భువనేశ్వరి నాగార్జున, బాలసుబ్రహ్మణ్యం, నరేష్, ఖాదర్ భాషా సురేశ్ తదితరులు పాల్గొన్నారు.

తిరుపతి యుటిఎఫ్ కార్యాలయంలో నిరవధిక దీక్షకు సిపిఎం జిల్లా కార్యదర్శి వందవాసి నాగరాజు, డివైఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎస్.జయచంద్ర, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఎన్.మాధవకృష్ణ సంఘీభావం ప్రకటించారు. 2004 నుంచి ఓల్డ్ పెన్షన్ స్కీం పునరుద్ధరించాలని ఆందోళన చేస్తూనే ఉన్నారని, నాలుగైదు సంవత్సరాలుగా సమరశీల పోరాటాలు చేస్తున్నా ప్రభుత్వాలకు పట్టడం లేదన్నారు. నివరధిక దీక్షతోనైనా రాజకీయ పార్టీలకు కనువిప్పు కావాలన్నారు. ముఖ్యమంత్రి మోసపూరిత ప్రకటనలు చేయడం బాధ్యాతారాహిత్యమన్నారు. కార్పొరేట్లకు కోట్లాది రూపాయలు కట్టబెడుతున్న ప్రభుత్వాలు ఉద్యోగ ఉపాధ్యాయులకు పెన్షన్ ఇవ్వడానికి ఎందుకు వెనుకాడుతున్నాయో బహిరంగపరచాలని డిమాండ్ చేశారు.



చిత్తూరులో..

ప్రభుత్వ ప్రాధాన్యతా భవన నిర్మాణాలు...

నిర్దేశిత గడువులో పూర్తవ్వాలి : కలెక్టర్

ప్రజాశక్తి -తిరుపతి టౌన్

ప్రభుత్వ ప్రాధాన్యతా భవనాల నిర్మాణాలను నిర్దేశిత గడువులోగా పూర్తి చేసి సంబంధిత శాఖలకు అప్పగించాలని, అందుకొరకు సంబంధిత ఇంజనీరింగ్ అధికారులు రోజువారీ ప్రణాళికతో పని చేయాలని కలెక్టర్ కే వెంకట రమణ రెడ్డి అన్నారు. గురువారం మధ్యాహ్నం ప్రభుత్వ ప్రాధాన్యత భవనాల నిర్మాణ పురోగతి, జల్ జీవన్ మిషన్ అంశాలపై రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణాభివద్ధి శాఖ స్పెషల్ సిఎస్ రాజశేఖర్ సంబంధిత అధికారులతో కలిసి విజయవాడ నుండి వర్చువల్ విధానంలో అన్ని జిల్లాల కలెక్టర్లతో సమీక్ష నిర్వహించి దిశా నిర్దేశం చేశారు. తిరుపతి జిల్లా కలెక్టరేట్ నుండి కలెక్టర్ సంబంధిత అధికారులతో కలిసి సమావేశంలో ఉన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పంచాయతీ రాజ్, గ్రామీణ శాఖకు సంబంధించి గ్రామ సచివాలయాలు, వైఎస్ఆర్ విలేజ్ హెల్త్ క్లినిక్ లు, వైఎస్ఆర్ రైతు భరోసా కేంద్రాలు, జల్ జీవన్ మిషన్ అంశాలపై ప్రభుత్వం నిర్దేశించిన గడువు మేరకు భవన నిర్మాణ పురోగతి ఉండాలని అన్నారు. జిల్లా పంచాయితీ రాజ్ ఇంజినీరింగ్ అధికారి వివరిస్తూ జిల్లాలో మంజూరైన 414 గ్రామ సచివాలయం భవనాలలో 197 పూర్తి అయిన వాటి మినహా మిగిలిన భవనాలు వివిధ స్థాయిల్లో ఉన్నాయని, విలేజ్ హెల్త్ క్లినిక్ లు 185 కు గాను 61 పూర్తి అయ్యాయని, రైతు భరోసా కేంద్రాలు 273 కు గానూ 132 పూర్తి అయ్యాయని కలెక్టర్ కు తెలుపగా ఈ నెల



అక్టోబర్ 21 నాటికి పూర్తి స్థాయిలో ఉన్న భవనాలను సంబంధిత శాఖల అధికారులకు అప్పగించాలని సూచించారు. అదే విధంగా వివిధ స్టేజిలు పూర్తి అయిన వాటిని వచ్చే నెల 5 నవంబర్ లోపు పూర్తి స్థాయిలో నిర్మాణం చేసి సంబంధిత శాఖల అధికారులకు అప్పగించాలని అన్నారు. పై కప్పు పూర్తి అయిన భవనాలను 10 డిసెంబర్2023 లోపు పూర్తి చేసి సంబంధిత శాఖలకు అప్పగించాలని, రూఫ్ స్థాయి గ్రామ సచివాలయాలను 10జనవరి' 2024 లోపు పూర్తి చేసి సంబంధిత శాఖలకు అప్పగించాలని కలెక్టర్ సూచించారు. అలాగే వివిధ స్థాయిలలో ఉన్న భవనాల నిర్మాణాలను వేగవంతం చేసి సకాలంలో పూర్తి చేయాలని అన్నారు. జిల్లాలో జల్ జీవన్ మిషన్ కింద పెండింగ్ పనులను 31 డిసెంబర్2023 లోపు గ్రామీణ ప్రాంతాల్లో ప్రతి ఇంటికి కుళాయి కనెక్షన్లు ఏర్పాటు చేసి సంబంధిత హర్ ఘర్ జల్ సర్టిఫికేట్ ను 26 జనవరి 2024 లోపు అందజేయాలని ఎస్ఈ ఆర్డబ్ల్యూఎస్ కు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఈ ఆర్డబ్ల్యూఎస్ అధికారి విజయ్ కుమార్, జిల్లా పంచాయితీ రాజ్ ఇంజినీరింగ్ అధికారి శంకర్ నారాయణ పాల్గొన్నారు.

ప్రతిరోజూ నివేదిక ఇవ్వాలి : కమిషనర్

ప్రజాశక్తి - తిరుపతి టౌన్

తిరుపతి సిటీ ఆపరేషన్ సెంటర్ పనులు ఆలస్యం అవుతున్నాయని, అనుకున్న కాల పరిమితి మేరకు సకాలంలో పనులను పూర్తి చేయాలని తిరుపతి మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ హరిత అన్నారు. కమిషనర్ హరిత మాట్లాడుతూ తిరుపతి మున్సిపల్ కార్పొరేషన్ స్థలంలో గతంలో ఉన్న పాతబడిన కార్యాలయాన్ని నేలమట్టం చేసి అదే స్థానంలో సిటీ ఆపరేషన్ సెంటర్ నిర్మిస్తూ ఉండడం, అందులో తిరుపతి మున్సిపల్ కార్పొరేషన్ నూతన కార్యాలయంతో పాటు కమాండ్ కంట్రోల్ సెంటర్ సీసీ కెమెరాలతో పర్యవేక్షణతో కూడిన భవనాన్ని నిర్మిస్తున్నామని తెలిపారు. సిఓసి భవనాన్ని నిర్మిస్తున్న గుత్తేదారులతో కమిషనర్ హరిత మాట్లాడుతూ పనులు



ఆలస్యం అవుతున్న విషయాన్ని ప్రస్తావిస్తూ మరో ఐదు నెలల్లోపు ఐదు స్లాబులు పూర్తి చేయాలని ఆదేశాలు జారీ చేశారు. పనులు పూర్తి అయ్యేంతవరకు ప్రతిరోజూ రిపోర్టును తనకు కచ్చితంగా అందజేయాలని సూపరింటెండెంట్ ఇంజనీర్ మోహన్‌కు ఆదేశాలు జారి చేసారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ ఇంజనీర్ చంద్రశేఖర్, ఏయికామ్ సంస్థ ప్రతినిధి భాలాజీ తదితరులు పాల్గొన్నారు.

జగనన్న ఆరోగ్య సురక్షతో ఆరోగ్యం : మేయర్

ప్రజాశక్తి -తిరుపతి టౌన్

జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో ప్రతి ఒక్క కుటుంబం ఆరోగ్యంగా ఉండడం తమ లక్ష్యం అని డాక్టర్ శిరీష, కమిషనర్ హరిత తెలిపారు. గురువారం ఉదయం నగర మేయర్ శిరీష, కమిషనర్ హరిత ఐఏఎస్, కార్పొరేటర్లు, అధికారులు, జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాలను పరిశీలించారు. తగు సూచనలను చేశారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ ప్రతి కుటుంబానికి ఉచిత వైద్యం అందించడమే ప్రభుత్వ లక్ష్యం అని తెలిపారు. ప్రతి ఇంటినీ, ప్రతి కుటుంబాన్నీ, ప్రతి వ్యక్తినీ, ఆరోగ్యపరంగా సురక్షితంగా ఉంచే గొప్ప కార్యక్రమము అని అన్నారు. మంచి వైద్యం కోసం ఏ కుటుంబం అప్పులు పాలయ్యే పరిస్థితి రాకూడదని, ఆరోగ్య సురక్ష ద్వారా మంచి వైద్యం అందిస్తున్నారని తెలిపారు. పేషెంట్లకు మెడికల్ కిట్లు, మందులు పంపిణీ చేశారు. కార్పొరేటర్ షాలిని, నగరపాలక ఆరోగ్యాధికారి యువ అన్వేష్ రెడ్డి, వైఎస్ఆర్సిపి నాయకులు తూకివాకం మహి, శానిటరీ సూపర్వైజర్ చెంచయ్య పాల్గొన్నారు.

జగనన్న చేదోడు లబ్ధి రూ.10.18 కోట్లు

ప్రజాశక్తి - తిరుపతి టౌన్

నాలుగో విడత జగనన్న చేదోడు ద్వారా రాష్ట్ర వ్యాప్తంగా 3,25,020 మంది అర్హులైన రజక, నాయీబ్రాహ్మణ, టైలర్ అన్నదమ్ములు, అక్క చెల్లెమ్మలకు రూ. 325.02 కోట్ల ఆర్థిక సాయాన్ని కర్నూలు జిల్లా ఎమ్మిగనూరు నుండి ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి గురువారం బటన్ నొక్కి లబ్ధిదారుల ఖాతాల్లో జమ చేశారు. తిరుపతి జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరం నుండి కలెక్టర్ కె.వెంకటరమణా రెడ్డి సత్యవేడు ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం, సంబంధిత అధికారులతో, లబ్ధిదారులతో హాజరై సి.ఎం సమావేశ ప్రత్యక్ష ప్రసారాన్ని వీక్షించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ పేద ప్రజలు అధిక వడ్డీలకు ఇతరులను ఆశ్రయించరాదని, ఆర్థికంగా వారు ఎదగాలనే సదుద్దేశ్యంతో కుల వత్తి చేసుకునే దుకాణాలు కలిగిన రజక, నాయీబ్రాహ్మణ, టైలర్ అన్నదమ్ములు, అక్కచెల్లెమ్మల సంక్షేమం కోసం అర్హత కలిగిన లబ్ధిదారులకు సంవత్సరానికి 10 వేల చొప్పున వరుసగా నాలుగు సంవత్సరాలు 40 వేలు అందిస్తున్న



లబ్ధిదారులకు మెగా చెక్ అందిస్తున్న కలెక్టర్

ఆర్థిక సహాయం జగనన్న చేదోడు అని, దాని ద్వారా వారి వత్తిని అభివద్ధి చేసుకునేందుకు వినియోగించుకోవాలని, చేదోడు నాల్గవ విడత నేపథ్యంలో రాష్ట్ర వ్యాప్తంగా లబ్ధిదారుల ఖాతాలకు రాష్ట్ర ముఖ్యమంత్రి కర్నూలు జిల్లా ఎమ్మిగనూరు నుండి జమ చేసే కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు అని అన్నారు.

జగనన్న చేదోడు 2020-21 సంవత్సరానికి గాను 8526 మంది లబ్ధిదారులకు రూ. 8.53 కోట్లు, 2021-22లో 9392 మంది లబ్ధిదారులకు రూ. 9.39 కోట్లు లబ్ధి చేకూరిందని, 2022-23లో 10813 మంది లబ్ధిదారులకు సుమారు రూ. 10.81 కోట్లు లబ్ధి చేకూరిందని గుర్తు చేశారు. అర్హత ఉండి ఎవరికైనా జగనన్న చేదోడు అందకుంటే వారు మళ్ళీ సంబంధిత సచివాలయంలో దరఖాస్తు చేసుకుంటే వెరిఫై చేసి సోషల్ ఆడిట్ అనంతరం వచ్చే జూన్, డిసెంబర్ నెలలో అర్హత మేరకు సంక్షేమ ఫలాలు అందేలా చర్యలు చేపడతామని తెలిపారు. సత్యవేడు ఎమ్మెల్యే మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంలో అన్ని వర్గాల ప్రజలకు అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తూ కుల, మత, వర్గ, పార్టీ వివక్షత లేకుండా పేద ప్రజల ఖాతాలలో నిష్పాక్షికంగా అవినీతికి తావు లేకుండా నేరుగా జమ చేసి ఆర్థికంగా అండగా ఉంటూ సంక్షేమం, అభివద్ధి ని సాకారం చేస్తున్నారని అన్నారు. జిల్లాలోని 10,177 మంది లబ్ధిదారులకు రూ.10 వేల వంతున వ్యక్తిగత ఖాతాలకు జమ చేయనున్న మొత్తం సుమారు రూ.10.18 కోట్లు మెగా చెక్కును లబ్ధిదారులకు జిల్లా కలెక్టర్, సత్యవేడు ఎమ్మెల్యే తో కలిసి అందచేశారు. ఇందులో టైలర్స్ 6608 మందికి రూ. 6.61 కోట్లు, రజకులు 3315 మందికి రూ. 3.32 కోట్లు, నాయి బ్రాహ్మణులు 996 మందికి రూ. 1 కోటి లబ్ధి చేకూరనున్నదని తెలిపారు.

శ్రీసిటీని సందర్శించిన జర్మనీ 'గోట్టింగెన్' విద్యార్థులు

ప్రజాశక్తి - వరదయ్యపాలెం

జర్మనీలోని ప్రముఖ గోట్టింగెన్ విశ్వవిద్యాలయానికి చెందిన 35 మంది అధ్యాపకులు, విద్యార్థుల ప్రతినిధి బందం గురువారం శ్రీసిటీని సందర్శించింది. ప్రొఫెసర్ సబాస్టిన్ నేతత్వంలో సందర్శనకు విచ్చేసిన వారు స్థానిక బిజినెస్ సెంటర్‌లో శ్రీసిటీ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ రవీంద్ర సన్నారెడ్డితో ప్రత్యేకంగా సమావేశమయ్యారు. సుస్థిర అభివద్ధి లక్ష్యాలతో వేగంగా ముందుకు సాగుతున్న శ్రీసిటీ యొక్క పలు ప్రత్యేకతలను రవీంద్ర సన్నారెడ్డి వారికి వివరించారు. పర్యావరణ పరిరక్షణకు పెద్దపీట వేస్తూ పారిశ్రామిక వద్ధిని సాధించడంపై తాము ప్రత్యేక దష్టి సారిస్తున్నట్లు పేర్కొన్నారు. అలాగే, దేశంలోని అత్యుత్తమ కార్బన్-న్యూట్రల్ మ్యానుఫ్యాక్చరింగ్ జోన్‌లలో ఒకటిగా ఎదగాలని లక్ష్యంగా పెట్టుకున్నామని చెప్పారు. స్థానిక యువత ఉపాధి కల్పన కోసం చేపడుతున్న నైపుణ్యాభివద్ధి చర్యలు, కార్పొరేట్ సామాజిక భాధ్యత (సి ఎస్ ఆర్) కార్యక్రమాలు, ఆర్థికంగా వెనుకబడిన పరిసర ప్రాంతాలలో పై కార్యక్రమాలు ద్వారా



శ్రీసిటీని సందర్శించిన గోట్టింగెన్ వర్సిటీ విద్యార్థులు

ఎలాంటి మార్పులు తెచ్చాయన్న అంశాలను చర్చించారు. ఈ సందర్భంగా విదేశీ విద్యార్థుల ఇంటర్న్‌షిప్‌లకు శ్రీసిటీ తగు సహకారం అందిస్తుందని వారి ఒక ప్రశ్నకు ఎండీ సమాధానమిచ్చారు. పర్యటనలో భాగంగా ప్రతినిధి బందం క్రియా విశ్వవిద్యాలయాన్ని సందర్శించింది. ఇంకా చిన్న పాండూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి వైద్యులు, రోగులతో మాట్లాడారు.



ఆఫర్లను ప్రకటిస్తూ..

భారీ అమ్మకాలతో 'రాయల్ ఓక్' సంచలనం

ప్రజాశక్తి - చిత్తూరు అర్బన్

దసరా పండుగ భారీ అమ్మకాలతో చిత్తూరులో రాయల్ ఓక్ సంచలనం సృష్టిస్తోంది. చిత్తూరులో ప్రముఖ ఫర్నిచర్ బ్రాండ్ రాయల్ ఓక్. 10వేల చదరపు అడుగుల విస్తీర్ణంలో రాయల్ ఓక్ అతిపెద్ద ఫర్నిచర్ షోరూమ్‌గా నిలుస్తోంది. అమెరికా, ఇటలీ, మలేషియా, భారతదేశం నుంచి ప్రీమియం ఫర్నిచర్ ఎంపిక అవకాశాలను ప్రదర్శిస్తోంది. విలాసవంతమైన, సొగసైన బెడ్స్ కేవలం 19వేల నుంచి అందుబాటులో ఉన్నాయి. డైనింగ్ సెట్‌లో 14వేలు ప్రారంభం నుంచి ఉంది. అద్భుతమైన కుండీలు, వాల్‌ఆర్ట్స్, గడియారాలు, అద్దాలు తదితర గృహాలంకరణ వస్తువులను అందజేస్తుంది. వినియోగదారులు ఉత్పత్తులపై 70శాతం వరకు తగ్గింపును పొందే అవకాశాన్ని అందిస్తోంది. మరిన్ని వివరాలకు 072079 96757ను సంప్రదించాలని ఆ సంస్థ పిఆర్ఒ ఓ ప్రకటనలో పేర్కొన్నారు.

అమరరాజాకు 'గోల్డెన్ పీకాక్' అవార్డు

ప్రజాశక్తి - తిరుపతి సిటి

అమరరాజా ఎనర్జీ అండ్ మొబిలిటీ లిమిటెడ్ గోల్డెన్ పీకాక్ అవార్డును అందుకుంది. పర్యావరణ అనుకూల తయారీ పద్ధతులకు అమరరాజా అంకితభావానికి గుర్తింపుగా ఈ అవార్డు దక్కింది. లండన్‌లో జరిగిన ఓ వేడుకలో అమరరాజా గ్రూప్ చీఫ్ సస్టైనబిలిటీ ఆఫీసర్ ప్రశాంత్ తివారీ ఈ అవార్డు అందుకున్నారు. ఈ వేడుకలో ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ డైరెక్టర్స్, ఇండియా ప్రెసిడెంట్ - లెఫ్టినెంట్ జనరల్ సురేందర్‌నాథ్‌తో బ్రిటీష్ పార్లమెంట్ సభ్యులు సహాసర్ అలోక్‌శర్మ, ఛైర్మన్ డాక్టర్ తయేబ్ కమలిబీ హాజరయ్యారు. 1991లో భారతదేశంలోని ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ డైరెక్టర్స్ ద్వారా స్థాపించబడిన గోల్డెన్ పీకాక్ అవార్డులు అంతర్జాతీయ కార్పొరేట్ నైపుణ్యానికి చిహ్నంగా గుర్తింపు పొందాయి. అమరరాజా ఛైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ జయదేవ్ గల్లా ఈ అవార్డు పట్ల సంతృప్తిని వ్యక్తం చేశారు.

తిరుపతి ఆర్‌డిఓగా నిశాంత్ రెడ్డి

శ్రీకాళహస్తిఆర్డీవోగా ఎన్ రవిశంకర్ రెడ్డి

ప్రజాశక్తి -తిరుపతి టౌన్

రాష్ట్రంలో ఐదు నెలల తర్వాత అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో దీర్ఘకాలంగా పనిచేస్తున్న ఆర్డీవోలను బదిలీ చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ మేరకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె ఎస్ జోహార్ రెడ్డి ఉత్తర్వులు జారీ చేశారు. తిరుపతి ఆర్ డి ఓ గా ఉన్న కనక నర్సారెడ్డి బదిలీ అయ్యారు. నూతన ఆర్డీవోగా నిశాంత్ రెడ్డిని నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. శ్రీకాళహస్తి ఆర్‌డిఒగా ఎన్ రవిశంకర్ రెడ్డి నియమించారు. ఇక్కడ ఆర్డీవోను దుర్గ గుడి ఈవోగా నియమించిన విషయం తెలిసిందే. అలాగే పలమనేరు ఆర్డీవోగా నిమ్మనపల్లి మనోజ్ రెడ్డిని నియమించారు.




కనక నరసారెడ్డి బదిలీ

వేడుకగా గరుడసేవ

ప్రజాశక్తి - తిరుమల

శ్రీవారికి అత్యంత ప్రీతిపాత్రమైన గరుడసేవ గురువారం రాత్రి 6.30 గంటలకు ప్రారంభమయ్యింది.. బ్రహ్మోత్సవాల్లో ఈ గరుడసేవకు అత్యంత ప్రాముఖ్యత సంతరించుకుంది. అయితే ఈ ఏడాది రెండు బ్రహ్మోత్సవాలు జరుగుతున్నా భక్తుల సందడి తక్కువగానే ఉందని చెప్పవచ్చు. రెండోసారి నవరాత్రి బ్రహ్మోత్సవాలకు పెద్దసంఖ్యలో భక్తులు వస్తారని టిటిడి అంచనా వేసినా ఆస్థాయిలో సందడి కనిపించకపోవడం గమనార్హం. ఏదిఏమైనా ఈ ఏడాది బ్రహ్మోత్సవాల్లో భక్తుల సందడి తక్కువనే చెప్పవచ్చు.



తిరుమల శ్రీవారి గరుడసేవలో డిజిపి కసిరెడ్డి రాజేంద్రనాథ్‌రెడ్డి , టిటిడి ఛైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డి, ఈవో ఎవి ధర్మారెడ్డి

నారా లోకేష్‌ను కలిసిన నగరి టిడిపి నేతలు


నారా లోకేష్‌ను కలిసిన పుత్తూరు టిడిపి నేతలు

ప్రజాశక్తి-పుత్తూరుటౌన్: టిడిపి ప్రధాన కార్యదర్శి నారా లోకేష్‌ను చిత్తూరు పార్లమెంట్ బిసి సెల్ అధ్యక్షులు షణ్ముగరెడ్డి గురువారం రాజమహేంద్రవరంలో కలిశారు. నగరి నియోజకవర్గంలో ఇటీవల ఇంచార్జ్ భానుప్రకాష్‌పై జరిగిన దాడి విషయాలను లోకేష్ ఆరాదీశారని షణ్ముగరెడ్డి ఈ సందర్భంగా తెలిపారు. ఆరాచక పాలనను అంతం పలికే రోజులు దగ్గరపడ్డాయని అప్పటి వరకు కార్యకర్తలు ధైర్యంగా ఉండాలని లోకేష్ చెప్పినట్లు వివరించారు. భానుపై జరిగిన దాడిని ఖండిస్తూ ప్రజలు ఒక్కసారిగా రోడ్డు మీదకు వచ్చి ధర్నా చేయడానికి గుర్తించిన ఆయన ప్రజల్లో మార్పు మొదలైంది, వైసిపిని సాగనంపే రోజులు వచ్చాయని ప్రజలకు అండగా ఉండమని సూచించినట్లు షన్ముగరెడ్డి తెలిపారు. కార్యక్రమంలో టిడిపి నేతలు ధనుంజయ యాదవ్, ఎలమలైరెడ్డి, బి.ఎస్.హరి, లక్ష్మీపతి, ఆదుసుమల్లి నవీన్, సత్తిబాబు, సురేంద్రయాదవ్ తదితరులు ఉన్నారు.

నల్లయ్యకు ఉద్యోగోన్నతి



నల్లయ్యకు శుభాకాంక్షలు ఉద్యోగులు, ప్రజాసంఘ నేతలు

ప్రజాశక్తి - శ్రీకాళహస్తి: మండలంలోని ఇనగలూరు గ్రామ వీఆర్‌వో మించల నల్లయ్యకు పదోన్నతి లభించింది. ఆయన శ్రీకాళహస్తి తహశీల్దార్ కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్‌గా గురువారం బాధ్యతలు స్వీకరించారు. 18ఏళ్ల పాటు ఆయన వరదయ్యపాళెంలో గ్రామ సేవకుడిగా సేవలందించారు. అక్కడి నుంచి వీఆర్‌వోగా పదోన్నతిపై 14ఏళ్లు వివిధ మండలాల్లో పని చేసి తాజాగా పదోన్నతి పొంది శ్రీకాళహస్తి తహశీల్దార్ కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్‌గా బాధ్యతలు చేపట్టారు. రెవెన్యూ సమస్య పరిష్కారానికి తన వంతు కృషి చేస్తాని ఈ సందర్భంగా తెలిపారు. నల్లయ్యకు పలువురు శుభాకాంక్షలు తెలిపి సత్కరించారు.

తలకోన ఆలయానికి రూ.6.30లక్షలు ఆదాయం

ప్రజాశక్తి-యర్రావారిపాళెం: తలకోన సిద్దేశ్వరస్వామి ఆలయ వద్ద వనరులకు వేలం నిర్వహించగా రూ.6.30లక్షలు ఆదాయం వచ్చినట్లు ఈవో జయకుమార్ తెలిపారు. గురువారం ఆలయం వద్ద వేలం పాట నిర్వహించారు. దేవదాయశాఖ డివిజన్ ఇన్స్‌పెక్టర్ కిరణ్‌కుమార్ నేతృత్వం వహించారు. కొబ్బరి చిప్పలు సేకరణను గానూ రూ.63వేలు, పూజాసామగ్రి విక్రయించుట గానూ రూ.5.65లక్షలు ఆదాయం వచ్చినట్లు అధికారులు వెల్లడించారు. తలనీలాలు పోగుచేసుకోవడం, చెప్పులు భద్రపరచుట, స్వామి, అమ్మవార్ల వస్త్రాల సేకరణకు సంబంధించి పాటదారులు ముందుకు రాకపోవడంతో వేలం వాయిదా వేసినట్లు వివరించారు. కార్యక్రమంలో ఆలయ చైర్మన్ భూమిరెడ్డివేణుగోపాల్ రెడ్డి, కమిటీ సభ్యులు నాగిరెడ్డి, జయంత్, మధుసూదన్‌శెట్టి, రాజేశ్వరీ, సురేష్, మంజుల, శివప్రసన్న తదితరులు పాల్గొన్నారు.

సుబ్రమణ్యం తల్లికి ఎమ్మెల్యే నివాళి


నివాళులు అర్పిస్తున్న ఎమ్మెల్యే ఆదిమూలం

ప్రజాశక్తి-పిచ్చాటూరు: మండలంలోని వైసిపి నేత సుబ్రమణ్యం తల్లి శకుంతల ఇటీవల మరణించారు. ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం గురువారం పిచ్చాటూరు సుబ్రమణ్యం ఇంటికి చేరుకొని మృతురాలు శకుంతల చిత్రపటానికి నివాళులు అర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు. కార్యక్రమంలో వైసిపి నేతలు భాస్కర్‌నాయుడు, చలపతిరాజు, రమేష్‌రాజు, విష్ణుప్రియ, తదితరులు పాల్గొన్నారు.

పాలస్తీనాపై ఇజ్రాయిల్ దాడులకు నిరసన


నిరసన తెలుపుతున్న విద్యార్థి నాయకులు

ప్రజాశక్తి-క్యాంపస్: పాలస్తీనాపై ఇజ్రాయిల్ జరుపుతున్న దాడులు సరైనవి కావని ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంస్థ నిరసన తెలిపింది. గురువారం ఎస్వీయూలో విద్యార్థి నేతలు పాలస్తీనాపై జరుగుతున్న దాడిని ఖండించారు. కార్యక్రమంలో విద్యార్థులు గౌతమి, నారాయణ, శ్రీనివాసులు, కీర్తి తదితరులు పాల్గొన్నారు.

సీజనల్ వ్యాధులతో అప్రమత్తంగా ఉండండి

ప్రజాశక్తి-బుచ్చినాయుడుకండ్రిగ: వర్షాకాలంలో వచ్చే సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని డాక్టర్ వెంకటేష్ అన్నారు. గురువారం ఆర్.అనంతపురం గ్రామంలో గ్రామస్తులకు అవగాహన కల్పించారు. ఆయన మాట్లాడుతూ వర్షాకాలంలో కలుషితమైన నీటి ద్వారా వచ్చే వ్యాధులు, దోమల ద్వారా వచ్చే వ్యాధుల పట్ల అవగాహన కలిగి ఉండాలని పలు సూచనలు చేశారు.

కేసు నమోదులో పోలీసుల జాప్యం

ప్రజాశక్తి-బాలాయపల్లి: అక్రమంగా తవ్వకాలు జరుపుతున్న జెసిబి నిర్వాహకులపై కేసు నమోదులో పోలీసుల జాప్యం తగదని తహశీల్దార్ శ్రీనివాసులు అన్నారు. గురువారం స్థానిక విలేకరులతో ఆయన మాట్లాడారు. మండలంలోని పెండెరెడ్డిపల్లి(నాయుడుచెరువు కండ్రిగ)లో అక్రమంగా తెల్లరాయిని లోడుతున్న జెసిబిని పోలీసులకు అప్పగించామని తెలిపారు. మైనింగ్ అధికారులు వచ్చి పోలీసులకు అప్పజెప్పాలని ఆదేశించి వెళ్లిపోగా పోలీసులు మాత్రం ఇప్పటి వరకు కేసు నమోదు చేయకుండా నిర్లక్ష్యం వహిస్తున్నారన్నారు. అక్రమాలకు పాల్పడే వారిపై తప్పకుండా కఠిన చర్యలు ఉంటాయని ఆయన హెచ్చరించారు.

దాసు నియామకం అభినందనీయం


దాసును సత్కరిస్తున్న రిటైర్డ్ టీటీడీ ఉద్యోగులు

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం): తిరుపతిటౌన్ బ్యాంకు డైరెక్టరుగా తాటిపర్తి దాస్ నియామకం అభినందనీయం అని టిటిడి రిటైర్డ్ ఉద్యోగులు అన్నారు. టిటిడిలో సాధారణ వైద్య ఉద్యోగిగా చేరి అందరి మన్ననలు అందుకొంటూ దాస్ నాయకుడిగా ఎదిగాడని కొనియాడారు. గురువారం నగరంలోని ఓ ఫంక్షన్ హాల్‌లో టౌన్ బ్యాంకు డైరెక్టరుగా నియమితులైన దాస్‌కు అభినందన సభ ఏర్పాటు చేసి ఉద్యో గులు సత్కరించారు. కార్యక్రమంలో విశ్రాంత డిప్యూటి ఈవో ప్రభాక ర్‌రెడ్డి, టీటీడీ ఉద్యోగ సంఘాల జేఏసీ చైర్మన్ వెంకటరమణారెడ్డి, టీటీడీ ఎంప్లాయిస్ బ్యాంకు డైరెక్టర్ గోల్కొండ వెంకటేశం, టిటిడి ఎం ప్లాయిస్ బ్యాంకు చైర్మన్ చీర్ల కిరణ్, డైరెక్టర్లు వాసు, హేమలత ఎంఈఎఫ్ నాయకులు గంగయ్య, వాసు, వెంకటేష్, ధనంజయ, లోకచంద్ర, గంగయ్య పాల్గొన్నారు.

లిడ్ క్యాప్ భూములు అన్యాక్రాంతం కానివ్వం

త్వరలో కమిటీ నియామకం


సమావేశంలో మాట్లాడుతున్న సుబ్బయ్య

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం): మాదిగల సంక్షేమం, అభివృద్ధికి ఐదు ఎకరాల భూమిని ప్రభుత్వం కేటాయిస్తే ఆక్రమించడానికి కొందరు ప్రయత్నిస్తున్నారని, ఎవరు ఆక్రమణలకు యత్నించిన తాము అడ్డుకుంటామని తిరుపతి, చిత్తూరు ఉమ్మడి జిల్లా మాదిగల ఐక్య కమిటీ స్పష్టం చేసింది. గురువారం లిడ్ క్యాప్ భూముల్లో మాదిగ లిడ్‌క్యాప్ భూముల పరిరక్షణ కమిటీ చైర్మన్ సుబ్బయ్య అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. సుబ్బయ్య మాట్లాడుతూ లిడ్ క్యాప్ భూములను పరిరక్షించాలని కోరుతూ స్పందన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు ఇచ్చామని, అయితే ఇప్పటివరకు అధికారులు స్పందించలేదన్నారు. ఎస్సీ, ఎస్టీ యువజన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు గౌడపేరు చిట్టిబాబు మాట్లాడుతూ లిడ్ క్యాప్ భూములను కాపాడాలని కలెక్టర్‌కు వినతిపత్రం అందిస్తే ఆ సమాచారం కబ్జాదారులకు కొందరు అధికారులు అందించడం దుర్మార్గమన్నారు. కబ్జాదారులు తమకే ఫోన్ చేసి తమపై ఎలా ఫిర్యాదు చేస్తారని అడుగుతుండటం చూస్తే అధికారులు కబ్జాదారులకు ఎంతగా కొమ్ము కాస్తున్నారో అర్థమవుతోందన్నారు. ఇప్పటికైనా అధికారులు తీరు మార్చుకోవాలని లేకపోతే ఆ తరువాత జరిగే పరిణామాలకు వారే బాధ్యత వహించాల్సి వస్తుందన్నారు. మరో వారం రోజుల్లో ఒక కమిటీని వేసి ఆ భూముల పరిరక్షణకు తీసుకోవాల్సిన చర్యలపై ప్రత్యేక కార్యాచరణను రూపొందిస్తామన్నారు. కార్యక్రమంలో సుధాకర్, పిసి స్వామి, వాణమని, మునిరత్నం, శంకర్, పెంచలయ్య, శంకర్, బాలయ్య పాల్గొన్నారు.

అభివృద్ధి పనులు పరిశీలన


అభివృద్ధి పనులు పరిశీలిస్తున్న ఆర్డీవో

ప్రజాశక్తి-గూడూరు: గూడూరు పట్టణంలో జరుగుతున్న అభివృద్ధి పనులను త్వరగా పూర్తి చేయాలని ఆర్డీవో కిరణ్ అధికారులను ఆదేశించారు. గురువారం పట్టణంలో సాధుపేటలో పనులను ఆయన పరిశీలించారు. ఆయన మీడియాతో మాట్లాడుతూ పట్టణంలో 124 పనులు చేపట్టగా వాటిలో 44 పనులు పూర్తి చేశామన్నారు. మిగిలి పనులు వివిధ దశల్లో ఉన్నట్లు పేర్కొన్నారు. త్వరలో కాంట్రాక్టర్లతో సమీక్ష జరిపి అభివృద్ధి పూర్తి చేయడానికి చర్యలు చేపడతామన్నారు. కార్యక్రమంలో గూడూరు మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వరరావు తదితరులు ఉన్నారు.

జగనన్న ఆరోగ్య సురక్ష పేదలకు వరం

ప్రజాశక్తి - గూడూరురూరల్: ప్రభుత్వం విద్య, వైద్య రంగానికి అత్యధిక ప్రాధాన్యత ఇస్తోందని గూడూరు ఆర్డీవో కిరణ్ అన్నారు. స్థానిక జెడ్పి బాలికల ఉన్నత పాఠశాలలో జరిగిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ఆయన పరిశీలించారు. వైద్య సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

రాజకీయ కక్షతోనే అక్రమ కేసులు


ఇంటింటి తెలుగుదేశం కార్యక్రమంలో టిడిపి నేత భాను

ప్రజాశక్తి-పుత్తూరుటౌన్: మాజీ సిఎం చంద్రబాబు రాజకీయ కక్షతోనే ప్రభుత్వ అక్రమ కేసులు పెట్టి జైలులో పెడుతోందని నగరి టిడిపి ఇంచార్జ్ గాలి భానుప్రకాష్ అన్నారు. పుత్తూరు రూరల్ మండలంలోని నేసనూరు పంచాయతీ పరిధిలో ఇంటింటి తెలుగుదేశం కార్యక్రమాన్ని నిర్వహించారు. వచ్చే ఎన్నికల్లో అత్యధిక మెజారిటీతో గెలిపించాలని విజ్ఞప్తించారు. కార్యక్రమంలో నాయకులు గంజి మాధవయ్య, రవికుమార్, పాండురంగయ్య, మహిళలు పాల్గొన్నారు.

శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తి టిడిపి ఇన్‌చార్జి బొజ్జల సుధీర్‌రెడ్డి సతీమణి రిషితరెడ్డి ఆధ్వర్యంలో గురువారం శ్రీకాళహస్తిలో 'బాబుతో నేను' కార్యక్రమం నిర్వహించారు. టిడిపికి వస్తున్న ప్రజా ఆదరణ ఓర్వలేకే అధికార పార్టీ తప్పుడు కేసులు బనాయిస్తోందన్నారు. ఎపి అభివృద్ధి జరగాలంటూ చంద్రబాబు సిఎం కావాలని ఆమె అభిప్రాయపడ్డారు. శ్రీకాళహస్తిలో బొజ్జల సుధీర్‌రెడ్డిని గెలిపించాలని అభ్యర్థించారు. కార్యక్రమంలో జనసేన నేతలు కొట్టే సాయి, ఇతర నాయకులు మద్దతు పలికారు. టిడిపి నేతలు రమేష్, విజయకుమార్, దశరథాచారి, చక్రాలశివ, కాసరం రమేష్, కిషోర్, శాంతి తదితరులు పాల్గొన్నారు.

గూడూరురూరల్: రాష్ట్ర ప్రభుత్వ వ్యతిరేక విధానాలను వివరిస్తూ గూడూరు టిడిపి మాజీ ఎమ్మెల్యే పాశం సునీల్ ప్రజలతో పర్యటించారు. గురువారం పట్టణంలోని 11వ వార్డులో ఆయన ఇంటింటికి వెళ్లి బాబుతో నేను కార్యక్రమం ద్వారా ప్రజలతో మమేకమైయ్యారు. వచ్చే ఎన్నికల్లో వైసిపిని ఓడించాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు భాస్కర్‌రెడ్డి, శ్రీనివాసులు, వెంకటేశ్వరరాజు, శ్రావణి, భారతి, ప్రణీత్‌యాదవ్, నరసింహులు నాయుడు, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

సిఎంఎ నూతన భవనం ప్రారంభం


నూతన భవనాన్ని జ్యోతి ప్రజ్వలనతో ప్రారంభిస్తున్న అదనపు కమిషనర్ బాలాజీ

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం): ఇన్స్‌స్టిట్యూట్ ఆఫ్ కాస్ట్ అకౌంటెన్సీ ఆఫ్ ఇండియా (ఐసిఎంఎఐ) నూతన భవనాన్ని రాష్ట్ర జిఎస్టి అదనపు కమిషనర్ బాలాజి గురువారం తిరుపతిలో ప్రారంభించారు. ప్రారంభోత్సవానికి ముఖ్య అతిధిగా హాజరైన కమిషనర్ బాలాజి విద్యార్థులకు లైబ్రరి, ఏసీ రీడింగ్ గది, కంప్యూటర్ ల్యాబ్ సదుపాయాలు, సీఎంఏ సభ్యులకు కాన్ఫరెన్స్ హాల్ సదుపాయాన్ని ఏర్పాటు చేసిన తిరుపతి చాప్టర్ చైర్మన్ డాక్టర్ పార్థసారధిని అభినందించారు. ఉభయ తెలుగురాష్ట్రాల్లోనే సీఎంఏ విద్యార్థుల కోసం విభిన్న సదస్సులు నిర్వహించి తిరుపతి చాప్టర్ తన ప్రత్యేకత చాటుతోందన్నారు. ఈ సందర్భంగా తిరుపతి చైర్మన్ డాక్టర్ పార్థ సారథి మాట్లాడుతూ రాయలసీమ రీజియన్‌కి కేంద్రంగా తిరుపతి చాప్టర్ గత రెండు సంవత్సరాలుగా విద్యార్థులకు ఎన్నో సేవలను అందిస్తోందని, మరింత సౌకర్యాల కల్పనలో భాగంగా ఏసి స్టడీ రూమ్స్, కంప్యూటర్ ల్యాబ్స్, లైబ్రరీని అందుబాటులోకి తీసుకురావడం జరిగిందన్నారు. కార్యక్రమంలో తిరుపతి చాప్టర్ ఉపాధ్యక్షులు గుర్రప్పనాయుడు, జనరల్ సెక్రెటరీలు పూర్ణచంద్ర, ముస్తాక్, ట్రెజరర్ చైతన్య రెడ్డి, అదనవు సెక్రటరి శ్రీరాధారాణి, ఇతర మెంబర్లు స్టూడెంట్స్ పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

తెలుగుదేశం పార్టీకే గ్యారెంటీ పోయింది: మంత్రి ఆర్కేరోజా

ప్రజాశక్తి- నగరి: బాబుపై ఉన్నవన్నీ సాక్షాధారాలతో ఉన్న కేసులే అని మంత్రి ఆర్కేరోజా అన్నారు. గురువారం నగరి పట్టణంలో మీడియాతో ఆమె మాట్లాడారు. ప్రస్తుతం చంద్రబాబు అరెస్ట్ అయిన కేసులకు సంబంధిత విచారణ 2017లోనే మొదలైందన్నారు. అప్పటి ముఖ్యమంత్రి కూడా ఆయనే అన్నారు. తీగలాగితే డొంకంతా కదిలిందన్నట్లు నాడు ఈడీ లాగిన తీగకు నేడు చంద్రబాబు డొంకంతా కదిలిందన్నారు. ఇందులో ప్రస్తుత ప్రభుత్వం పాత్ర ఏముందన్నారు. తప్పించుకోవడానికి, జనంలో సానుభూతికే భువనేశ్వరి, లోకేష్, టీడీపీ శ్రేణులు ప్రభుత్వంపై నిందలు వేస్తున్నారన్నారు. బాబు తప్పు చేయలేదన్న ఆధారాలు, సాక్ష్యాలు ఉంటే అధికారులను, జడ్జిని సంప్రదించాలి గానీ మీడియా ముందుకు వెళ్లడం దేనికన్నారు. కోట్లకు కోట్లు పెట్టి రప్పించుకున్న లాయర్లపై నమ్మకం లేదా అని ప్రశ్నించారు. బాబుపై ఉన్నవన్నీ సాక్షాధారాలతో ఉన్న కేసులే అన్నారు. అన్నిటికీ శిక్షపడితే ఆయన జీవితాంతం జైల్లో ఉండాల్సిందే అన్నారు. భవిష్యత్తు గ్యారెంటీ అంటూ టీడీపీ నాయకులు ప్రగల్భాలు పలుకుతున్నారని చంద్రబాబు ఎప్పుడు వస్తారో గ్యారెంటీ లేదని, లోకేష్ జైలుకు వెళ్లడు అనడానికి గ్యారెంటీ లేదని, 175 స్థానాల్లో వంద స్థానాల్లో క్యాండెట్స్‌కు గ్యారెంటీ లేదని, దీంతో ఆ పార్టీ భవిష్యత్తుకే గ్యారెంటీ లేకుండా పోయిందన్నారు. నిజాలు మాట్లాడితే టీడీపీ నాయకులు క్యారెక్టర్ అసాసియేషన్ చేస్తున్నారన్నారు. మన సంస్కృతి సాంప్రదాయాలు దేశానికి వెన్నుముకలు యువకులను విలువలతో పెంచడం, మహిళల్ని గౌరవించడం అందులో భాగమన్నారు. వీటిని విస్మరించి టీడీపీ నాయకులు మహిళల్ని నీచంగా మాట్లాడటం, చిన్న పిల్లలచేత నీచరాజకీయాలు మాట్లాడిస్తూ వాళ్లల్లో విషం నింపుతూ సాంప్రదాయలకు తూట్లు పొడుస్తున్నారన్నారు. మహిళ గురించి ఎదో తెలిసినట్లుగా మాట్లాడి పేరుప్రతిష్టలను భ్రష్టుపట్టించే హక్కు ఎవరికీ లేదన్నారు. ఇలా మాట్లాడే వారిని ఎప్పటికప్పుడు ఖండించాలన్నారు. తప్పు ఎక్కడ జరిపినా ఆపాలి తప్ప దాన్ని వీడియోలు, సెల్ఫీలు తీసుకొని ప్రచారం చేయకూడదన్నారు. ఎక్కడ మహిళలన్ని గౌరవిస్తారో అక్కడ దేవతలు కొలువుంటారన్నారు. అందుకే ముఖ్యమంత్రి ప్రతి సంక్షేమ పథకాన్ని మహిళల పేరుతో అమలుచేస్తూ, రాజకీయంగా వారికి విలువనిస్తూ మహిళా సాధికారతకు బాటలు వేస్తున్నారన్నారు.

జాతీయ స్థాయి ఇన్స్పైర్ ఎగ్జిబిషన్‌లో సత్తా చాటిన బాలశాస్త్రవేత్తలు

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: చిత్తూరు జిల్లా ఖ్యాతిని జాతీయ స్థాయిలో ఇనుమడింపజేసేలా ఉపాధ్యాయులు, విద్యార్థులు కృషి చేయాలని కలెక్టర్ ఎస్.షన్మోహన్ తెలిపారు. గురువారం జిల్లా సచివాలయంలో జిల్లా కలెక్టర్, జిల్లా విద్యాశాఖ అధికారులతో జపాన్‌లో జరిగే అంతర్జాతీయ సకురా ప్రాజెక్ట్ అండ్ ఎగ్జిబిషన్ కాంపిటీషన్‌లో ప్రదర్శించే జి బ్యాక్స్ స్మార్ట్ ఎగ్జిబిషన్ ప్రాజెక్టుకు సంబంధించి కలెక్టర్‌కు వివరించారు. 9వజాతీయ స్థాయి ఇన్స్పైర్ ఎగ్జిబిషన్, ప్రాజెక్టు కాంపిటీషన్ ప్రదర్శనలో పాల్గొని అద్భుతమైన ప్రతిభ కనపరిచి జపాన్‌లో జరిగే సకురా ప్రదర్శనకు ఎంపికైన గుడిపాల మండలం జడ్పీ హెచ్ఎస్ ఏఎల్ పురం 8వ తరగతి విద్యార్థి కే.ప్రణయ గైడ్, టీచర్ శ్రీరంగలక్ష్మి, పీలేరు మండలం జంగంపల్లి జడ్పీహెచ్ఎస్‌లో 9వ తరగతి చదువుతున్న పడిగల చరణ్ తేజ్, జిల్లా సైన్స్ ఆఫీసర్ ఆర్‌వి. రమణ, ఇతర సంబంధిత అధికారులతో సమావేశమయ్యారు. ఈసందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మన దేశానికి, రాష్ట్రానికి, జిల్లాకు పేరు ప్రతిష్టలు పెరిగేలా ప్రాజెక్టులను ఎలా అభివద్ధి చేయాలో వారికి సూచనలు చేశారు. జిల్లా సైన్స్ ఆఫీసర్ ఆర్‌వి రమణ, ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ ఎడ్యుకేషన్ అండ్ రీసెర్చ్ తిరుపతి జిల్లా ప్రొఫెసర్ ఈశ్వర్ రామిరెడ్డి, ప్రొఫెసర్ శ్రీరామ్ సుందర్, పివికేఎన్ కాలేజ్ లెక్చరర్ భాను ప్రకాష్, అగస్త్య ఇంటర్నేషనల్ ఫౌండేషన్ కుప్పం, హెడ్ ఆఫ్ ది డిపార్ట్మెంట్ కుమార్ వీరందరి ఆధ్వర్యంలో జపాన్‌కు వెళ్లే ప్రోటో టైప్ ప్రాజెక్ట్స్ కం ఎగ్జిబిట్స్ మార్పులతో భవిష్యత్తు ప్రణీతంలో పరిశోధనాత్మకంగా మార్పులు చేర్పులతో మూడు దశలలో అభివద్ధి పరిచి సత్ఫలితాలతో బాలశాస్త్రవేత్తలను నుంచి జపాన్ సకురాలో నవంబర్ 5 నుండి 7వ తేదీవరకు జరిగే ప్రదర్శనలో పాల్గొనే విధంగా ప్రణాళికలు సిద్ధం చేయాలని తెలిపారు.

నీటి వృథా.. పట్టించుకోకుంటే ఎలా.!



ప్రజాశక్తి - యర్రావారిపాళెం: మండలంలోని బోడేవాండ్లపల్లిలో తాగునీటి సమస్య ఏర్పడిందని స్థానికులు చెబుతున్నారు. బస్టాండులో సిసి రోడ్డు నిర్మాణానికని కాంట్రాక్టర్ మెయిన్ పైపలైన్ని తవ్వేశారన్నారు. అయితే తిరిగి పునరుద్ధరించకపోవడంతో సమస్య తలెత్తిందని గ్రామస్తులు మండిపడుతున్నారు. పైపులైను లీకై నీరు వృథాగా పోతున్నట్లు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. సమస్యను సర్పంచ్, పంచాయితీ కార్యదర్శి దృష్టి తీసుకెళ్లినా పరిష్కరించలేదని బోడేవాండ్లపల్లి వాసులు విమర్శిస్తున్నారు. ఇకనైనా నిర్లక్ష్యం వీడి నీటి వృథా కాకుండా పైపులైను మరమ్మత్తులు చేపట్టి సమస్యను పరిష్కరించాలని ప్రజలు కోరుతున్నారు.

ఆరేటమ్మ ఆలయంలో విశేష పూజలు

అమ్మవారిని దర్శించుకున్న మంత్రి రోజా

ప్రజాశక్తి-పుత్తూరుటౌన్: పట్టనంలోని స్థానిక ఆరేటమ్మ ఆలయంలో నవరాత్రి ఉత్సవాలు అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి. గురువారం అమ్మవారికి దేవస్థానం విశేష పూజా కార్యక్రమాలు చేపట్టింది. అమ్మవారిని మంత్రి ఆర్‌కె రోజా దర్శించుకొని మొక్కులు తీర్చుకున్నారు. కార్యక్రమంలో ఆలయ చైర్మన్ మనోహర్‌రెడ్డి, మున్సిపల్ చైర్మన్ హరి, వైస్ చైర్మన్లు. జయప్రకాష్, శంకర్. కౌన్సిలర్లు, పుత్తూరు మునిసిపల్ ప్రజా ప్రతినిధులు, వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ట్రాఫిక్ జామ్.. పోలీసులు కామ్

ప్రజాశక్తి-బుచ్చినాయుడు కండ్రిగ: మండల కేంద్రంలోని మెయిన్ రోడ్డులో అడ్డదిడ్డంగా వాహనాలు నిలిపివేస్తుండడంతో సమస్యగా ఉందని స్థానికులు అంటున్నారు. ట్రాఫిక్ నియంత్రించాల్సి పోలీసులు నిమ్మకుండ పోతుండడంతో ఎక్కడివాహనాలు అక్కడే పార్క్ చేసేస్తున్నారని, దీంతో ట్రాఫిక్ జామ్ అయి ఇబ్బందులు పడుతున్నామని వాహనదారులు అసహనం వ్యక్తం చేస్తున్నారు. ఉదయం, సాయంత్రం ట్రాఫిక్ అధికంగా ఉంటోందని ప్రజలు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా పోలీసులు పట్టించుకొని ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరించాలని పలువురు కోరుతున్నారు.

భూకబ్జాలు మితిమీరుతున్నాయి

-పులివర్తి సుధారెడ్డి

ప్రజాశక్తి-యర్రావారిపాళెం: అధికార పార్టీ నేతల భూకబ్జాలు మితిమీరుతున్నాయని చంద్రగిరి టిడిపి ఇంచార్జ్ పులివర్తినాని సతీమణి పులివర్తి సుధారెడ్డి ఆరోపించారు. గురువారం మండలంలోని నెరబైలులో బాబుతో నేను కార్యక్రమం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి ప్రజా సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామాలలో కనీస మౌళిక సదుపాయాలు కరువయ్యాయని, ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని విమర్శించారు. రెవెన్యూ అధికారుల అండతో వైసిపి నాయకులు భూ ఆక్రమణలు, ఇసుక అక్రమ రవాణా చేస్తున్నారని దుయ్యబట్టారు. ఎర్రచందనం స్మగ్లింగ్ పెచ్చుమీరుతోందని దుయ్యబట్టారు. ప్రశ్నిస్తున్న వారిపై అక్రమ కేసులు బనాయిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రానున్న ఎన్నికల్లో టిడిపిని గెలిపించాలని, చంద్రగిరి టిడిపి అభ్యర్థి పులివర్తి నానిని ఆశీర్వదించి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. కార్యక్రమంలో టిడిపి, జనసేన నేతలు పాల్గొన్నారు.

వధూవరులకు పులివర్తి ఆశీర్వాదం

ప్రజాశక్తి-పాకాల: టిడిపి నేత నగరం వంశీకృష్ణ పెళ్లి వేడుకల్లో చంద్రగిరి ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నాని పాల్గొన్నారు. వదూవరులను ఆశీర్వదించారు.

స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకుందాం: కలెక్టర్


మేరా మట్టి మేరా దేశ్ ర్యాలీని ప్రారంభిస్తున్న జిల్లా కలెక్టర్

చిత్తూరుఅర్బన్: భారతదేశ సమగ్రతను దేశ ఔన్నత్యాన్ని కాపాడుదామని కలెక్టర్ ఎస్.షన్మోహన్ పిలుపునిచ్చారు. ఆజాదీ కాఅమత్ మహోత్సవ్ కార్యక్రమంలో భాగంగా గురువారం ఉదయం కలెక్టరేట్‌లో మేరా మట్టి మేరా దేశ్, కలశ యాత్ర ర్యాలీని నిర్వహించారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ భారతదేశ సమగ్రత సౌభ్రాతత్వాన్ని పెంపొందించే విధంగా మేరా మట్టి మేరా దేశ్ కార్యక్రమం చేపట్టి మట్టిని సేకరించి దేశ రాజధానిలోని పార్లమెంటుకు పంపడం జరుగుతుందని తెలిపారు. ఈనెల 31 వరకు ఈకార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. డిఆర్ఓ ఎన్.రాజశేఖర్, ఇండో టిబెట్ బోర్డర్ పోలీస్ డిప్యూటీ కమాండెంట్ ఆశిష్, జడ్పీ వైస్‌చైర్మన్ రమ్య, జడ్పీ సీఈఓ ప్రభాకర్‌రెడ్డి, డ్వామా పీడీ గంగాభవాని, హౌసింగ్ పిడి పద్మనాభం, డీపీఓ లక్ష్మి, పివికేఎన్ ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ భాను ప్రకాష్, జిల్లా సైనిక వెల్ఫేర్ అధికారి విజయ శంకర్ రెడ్డి, నెహ్రూ యువ కేంద్రం జిల్లా కోఆర్డినేటర్ ప్రదీప్ కుమార్, జిల్లా టూరిజం అధికారి నరేంద్ర పాల్గొన్నారు.

స్వేచ్ఛనిచ్చిన సమరయోధులను గౌరవించాలి

స్మరించుకోవడం మన బాధ్యత: మంత్రి రోజా


ర్యాలీలో పాల్గొన్న మంత్రి రోజా

ప్రజాశక్తి- నగరి: జన్మనిచ్చిన నేల తల్లిని, స్వేచ్ఛగా జీవించేందుకు అవకాశం కల్పించిన దేశాన్ని గౌరవించుకునేందుకే నా మట్టి.. నా దేశం కార్యక్రమమని మంత్రి ఆర్కేరోజా అన్నారు. గురువారం నగరి పట్టణంలో నియోజకవర్గస్థాయి నా మట్టి నా దేశం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇందులో భాగంగా ఓంశక్తి ఆలయం వద్ద నుంచి టవర్‌క్లాక్ సెంటర్ వరకు దేశభక్తి నినాదాలు చేస్తూ భారీ ర్యాలీ నిర్వహించారు. టవర్‌క్లాక్ సెంటర్‌లో జాతీయ పతాకాన్ని అవిష్కరించారు. అన్ని మండలాల నుంచి వచ్చిన మట్టిని ఒకచోటకు చేర్చి ఆ మట్టిని చేతబట్టి ప్రతిజ్ఞ చేశారు. నగరి, పుత్తూరు మున్సిపల్ చైర్మన్లు పీజీ నీలమేఘం, హరి, వైస్‌చైర్మన్‌లు బాలన్, జయప్రకాష్, శంకర్, వెంకటరత్నం, ఎంపీపీలు భార్గవి, మునివేలు, దీప, విజయలక్ష్మి, జమున, మున్సిపల్ కమిషనర్లు వెంకట్రామిరెడ్డి, కెఎల్ఎన్ రెడ్డి, ఎంపీడీవోలు లీలామాదవి, ప్రసాద్, చంద్రమౌళి, భానుమూర్తి పాల్గొన్నారు.

అర్హులందరికీ సంక్షేమ పథకాలు: ఎంపి

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్ : దేశంలో ఎక్కడా అమలు చేయని సంక్షేమ పథకాలను అమలు చేస్తున్న ఘనత సిఎం వై.ఎస్.జగన్మోహన్ రెడ్డికే దక్కుతుందని చిత్తూరు ఎంపి ఎన్.రెడ్డప్ప పేర్కొన్నారు. జగనన్న చేదోడు పథకం కింద రజక, నాయి బ్రాహ్మణ, టైలర్ వత్తిదారులకు నాలుగో విడత ఆర్థిక సాయం కింద రూ.10వేలు ఆర్థిక లబ్ధి చేకూర్చే కార్యక్రమాన్ని సిఎం గురువారం కర్నూలు జిల్లా ఎమ్మిగనూరు నుండి లాంఛనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమాన్ని చిత్తూరు నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఎంపి, జెసి శ్రీనివాసులు, చిత్తూరు మేయర్ అముద, జెడ్పి వైస్ చైర్‌పర్సన్ రమ్య, స్త్రీ శిశు సంక్షేమశాఖ జోనల్ చైర్‌పర్సన్ శైలజా రెడ్డి, జెడ్పి సిఈఓ ప్రభాకర్ రెడ్డి, లబ్ధిదారులు వీక్షించారు. ఎంపీ ఎన్.రెడ్డప్ప మాట్లాడుతూ సంక్షేమ పథకాలను పూర్తి పారదర్శకంగా అర్హులకు చేరవేయడం జరుగుతున్నదని తెలిపారు. జిల్లా జాయింట్ కలెక్టర్ పి.శ్రీనివాసులు మాట్లాడుతూ. 2023-24 సంవత్సరంలో నాల్గవ విడత కింద 8,662 లబ్ధిదారులకు రూ.8.66కోట్లు ఆర్థిక లబ్ధి చేకూరడం జరిగిందని తెలిపారు. ఇదే విధంగా జగనన్న చేదోడు కింద గతంలో 2020-21 సంవత్సరంలో (మొదటి విడత) లబ్ధిదారుల సంఖ్య 8306 సాయం (రూ.8.31కోట్లు, 2021-22 సంవత్సరంలో (రెండవ విడత) లబ్ధిదారులసంఖ్య 8226 సాయం రూ.8.23 కోట్లు. 2022-23 సంవత్సరంలో (మూడవ విడత) లబ్ధిదారుల సంఖ్య 9477సాయం రూ.9.48 కోట్లు లబ్ధి చేకూరిందని తెలిపారు.

ప్రజా సంక్షేమమే ధ్యేయం


ప్రజా సమస్యలు తెలుసుకుంటున్న మంత్రి


ప్రజాశక్తి-పుత్తూరుటౌన్: ప్రజా సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం పథకాలు అమలుచేస్తోందని మంత్రి ఆర్‌కె రోజా అన్నారు. గురువారం పుత్తూరు మున్సిపాలిటీ పల్లూరు సచివాలయ పరిధిలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రజా సమస్యలను తెలుసుకొనే అక్కడికక్కడే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ హరి, వైస్ చైర్మన్లు జయప్రకాష్, శంకర్ అధికారులు పాల్గొన్నారు.

పారదర్శకంగా ఉపాధి పనులు



ప్రజాశక్తి-ఏర్పేడు: ఉపాధిహామీ పనులు పారదర్శకంగా నిర్వహించాలని అధికారులను డ్వామా పిడి శ్రీనివాస ప్రసాద్ ఆదేశించారు. గురువారం మండల కేంద్రంలో సామాజిక తనిఖీ బహిరంగ సభలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా పిడి మాట్లాడుతూ విలైనంత ఎక్కువ మందికి ఉపాధి పనులు కల్పించాలని, ఆరు గంటల పాటు పని చేసేలా చూడాలన్నారు. ఆడిట్‌లో రూ. 45490 అవకతవకలు జరిగినట్లు గుర్తించామన్నారు. సంబంధిత సిబ్బంది ద్వారా రికవరి చేయిస్తామని ఆయన స్పష్టం చేశారు. కార్యక్రమంలో డివిఓ భాగ్యలక్ష్మి, ఎపిడి సరిత, ఎంపిడివో గిడ్డయ్య, ఎపివో దేవరి, ఎస్ఆర్‌పి ఆవులయ్య తదితరులు పాల్గొన్నారు.

పచ్చాలమ్మకు ప్రత్యేక పూజలు



ప్రజాశక్తి-బుచ్చినాయుడుకండ్రిగ: మండలంలోని పల్లమాల గ్రామంలో వెలసిన పచ్చాలమ్మకు విశేష పూజలు జరిగాయి. శరన్నవరాత్రులలో భాగంగా అమ్మవారికి అభిషేకాలు అలంకరణ వైభవంగా జరిగింది.

ఆకట్టుకున్న కళా బృందాలు



ప్రజాశక్తి-తిరుమల: శ్రీవారి గరుడవాహనసేవ కన్నులపండువగా సాగింది. ప్రీతి పాత్రమైన గరుత్మంతునిపై మలయప్ప స్వామి తిరువీధుల్లో ఊరేగుతూ భక్తులను కటాక్షించారు. స్వామివారి దివ్యస్వరూపాన్ని తిలకించడానికి ఉదయం నుంచి తిరువీధుల్లో భక్తులు వేచి ఉన్నారు. దాదాపు ఐదు గంటల పాటు సాగిన గరుడ సేవను అధిక సంఖ్యలో భక్తులు దర్శించుకున్నారు. మాఢవీధుల మూలల్లో క్యూ లైన్లు ఏర్పాటు చేసి భక్తులకు దర్శనం కల్పించారు. 14 రాష్ట్రాల నుంచి వచ్చిన కళాకారులు వాహన సేవ ముందు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు భక్తులను అలరించాయి. దేవస్థానం అధికారులు, తిరుపతి జిల్లా పోలీసులు సమన్వయంతో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా జాగ్రత్తలు తీసుకొన్నారు.



కార్మికులకు జీతాలు చెల్లించాలి

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: జిల్లా గ్రీన్ అంబాసిడర్ కార్మికులకు పెండింగ్లో ఉన్న 25 నెలల బకాయి జీతాలను చెల్లించాలని కోరుతూ ఏఐటీయూసీ ఆధ్వర్యంలో గ్రీన్ అంబాసిడర్ వర్కర్స్ యూనియన్ వర్కింగ్ ప్రెసిడెంట్ రాజేంద్రన్, జిల్లా కార్యదర్శి ఎస్.గోవిందస్వామి నాయకత్వంలో గురువారం చిత్తూరు జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు నిరసన తెలిపారు. ఏఐటియుసి జిల్లా కార్యదర్శి టీ.కోదండయ్య మాట్లాడుతూ కార్మికులకు సుమారు 25 నెలలు జీతాలు పెండింగ్లో ఉంటే ఆ కుటుంబాలు ఏవిధంగా పోషించుకోవాలని ప్రశ్నించారు. జీతాలు పెండింగ్లో ఉన్నాయని అనేక సందర్భాల్లో జిల్లా కలెక్టర్ దష్టికి, డిపిఓకి తీసుకెళ్లిన ఇప్పటికీ వరకు జీతాలు చెల్లించకపోవడం చాలా అన్యాయమన్నారు. ఏఐటీయూసీ జిల్లా నాయకులు కే.మణి, యూనియన్ జిల్లా అధ్యక్షకార్యదర్శులు రాజేంద్ర, గోవింద్ స్వామి, యేసు పాదం, రవి, కష్ణయ్య, కుమార్ పాల్గొన్నారు.